తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
8 సెప్టెంబర్ 2026
పేజీలు : 08
Follow :

## ప్రజా సమస్యలపై చర్చకు భయపడే కాంగ్రెస్.. బీఆర్ఎస్ గొంతు నొక్కుతోంది

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టుపై తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం**

6

# అసెంబ్లీ సాక్షిగా.. ప్రజాస్వామ్యం ఖూనీ

## బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం దారుణం

**22ఏ భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలి: డాక్టర్ మెతుకు ఆనంద్**

**మోమిన్‌పేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గట్టు రామచంద్రరావు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం మోమిన్‌పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గట్టు రామచంద్రరావు, డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీలోకి వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమన్నారు. అసెంబ్లీ వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని, గొంతు పిసికి, ఈడ్చుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగడం కూడా దారుణమన్నారు.

అసెంబ్లీ గౌరవ సభగా కాకుండా కౌరవ సభగా మారిందని విమర్శించారు. ఒకవైపు అసెంబ్లీకి రావాలని చెబుతూ.. మరోవైపు ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వచ్చిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు చేతులు పట్టుకుని లాగడం, కింద పడేయడం, తొక్కడం వంటి ఘటనలపై ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణాల్లోని పేదలకు ఇచ్చిన హామీల్లో కనీసం ఒక్క హామీ అయినా



పూర్తిస్థాయిలో అమలు చేశారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22ఏ భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదాల వల్ల 22ఏ నిషేధిత జాబితాలో చేరిన భూములను అదే అధికారులు ఒక్క సంతకంతో తొలగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉండగా, బాధితులను అధికారుల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రత్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ డి. విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు డి. వెంకట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్. నరసింహారెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిష్టయ్య, అరుణ, బిచ్చయ్యతో పాటు ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

**ప్రారంభించిన చైర్ పర్సన్ శీరీష కృష్ణారెడ్డి**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** అలియాబాద్ 9వ వార్డులో కౌన్సిలర్ వడగం యమున శ్యామ్ ఆధ్వర్యంలో 6 లక్షలు, మజీద్ పూర్ లోని 10వ వార్డు కౌన్సిలర్ సరసం వనజ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 5లక్షలు, యాడారంలోని 12 వ వార్డు కౌన్సిలర్ హనుమాన్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో 5 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు ముఖ్య అతిథిగా అలియా బాద్ చైర్ పర్సన్ కంతం శీరీష కృష్ణారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణా రెడ్డి , కమిషనర్ వెంకట్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు వడగం యమున శ్యామ్, గాదే వెంకటేష్, గూదే వెంకటేష్, ముద్దం సుధాకర్ రెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి,నాయకులు వంగరి దినేష్, శ్రీనివాస్ రెడ్డి, సరసం అశోక్ రెడ్డి, మున్సిపల్ ఏఈఈ సనా షాహీన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల అవస రాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపాలిటీ అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పనులు పూర్తయిన అనంతరం మురుగునీటి పారుదల సమస్యలు తగ్గి, వార్డు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు

- వివిధ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు
- వివిధ మండలాలలో తాత మధు దిష్టిబొమ్మ దహనం.. నిరసన ర్యాలీలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వికారాబాద్ ఎమ్మెల్యే ప్రస్తుత తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మోమిన్ పెట్ బంటారం వికారాబాద్ మండలాలలో కాంగ్రెస్ నాయకులు స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలపై ఆందోళనకు దిగారు. ఎమ్మెల్సీ తాత మధుపై కేసు నమోదు చేయాలని వివిధ పోలీస్ స్టేషన్ లలో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. అలాగే వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసనలు ఎమ్మెల్సీ దిష్టిబొమ్మల దహనం ఆందోళన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. తెలంగాణ చరిత్రలో ఒక స్పీకర్ పై ఒక ప్రజాప్రతినిధి తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని ఇది చరిత్రలో చీకటి రోజు అని వ్యాఖ్యానించారు. ఒక దళితుడికి కాంగ్రెస్ పార్టీ అత్యున్న స్థానాన్ని గౌరవప్రదమైన స్పీకర్ పదవిని కట్టబెట్టి ఒక సామాజిక వర్గాన్ని గౌరవిస్తే ఆ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. స్పీకర్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# విద్యార్థుల కోసం పోరాడితే అరెస్టులా?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: బీజేపీ

**హయత్‌నగర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ–అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

లక్షలాది మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించిందని, అయితే నిరసనకు అనుమతులు



నిరాకరించడంతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమీపంలో విద్యార్థుల సమస్యలపై నిరసన తెలిపేందుకు వెళ్లిన కళ్లెం నవజీవన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకోవడమేనని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో బీజేపీ నాయకులు, కార్యకర్తల పోరాటాన్ని అణచివేయలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిమజ్జనాలకు సర్వం సిద్ధం చేయాలి

**రా చెరువు బేబీపాండ్ పనులు పరిశీలించిన అజయ్ యాదవ్**

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్‌లోని రా చెరువు ముందు ఏర్పాటు చేస్తున్న బేబీపాండ్ వద్ద బతుకమ్మ,గణేష్ నిమజ్జనాల కోసం చేపడుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పరిశీలించారు. పండుగల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పర్యావరణహితంగా

➤ మిగతా 6లో..





## తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 7 జనం సాక్షి :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు ఉరిపక్క రవికుమార్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కూడలిలో నిరసన ధర్నా నిర్వహించి తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, సుజాత నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు పాల్గొని తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాతా మధు వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు క్షమాపణ చెప్పాలని, ఆయనపై కఠిన చర్యలు తీసుకుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఉరిపక్క రవికుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, గణేష్ నాయక్, కందికంటి శ్రీధర్ గౌడ్, కొల్లూరి శ్రీనాథ్, గంధం రవి కేశవ, బాబా యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నోముల రవీందర్ గౌడ్, కొండోజు శ్రీనివాస్, కడారి బాలకృష్ణ యాదవ్, స్వర్ణ మాధవి, రేణు గౌడ్, లతా గౌడ్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అత్తాపూర్ పోలీసుల హెచ్చరిక



**రాజేంద్రనగర్, సెప్టెంబర్7(జనంసాక్షి) :** గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై అత్తాపూర్ ఇన్స్పెక్టర్ సీతయ్య నిర్వాహకులు, డీజే యజమానులకు అవగాహన కల్పించారు. ప్రార్థనా ప్రదేశాలు, ఊరేగింపుల్లో కేవలం రెండు సాధారణ సౌండ్ బాక్సులను పరిమిత శబ్దంతో మాత్రమే వినియోగించాలని సూచించారు. భారీ డీజేలు, సౌండ్ వాల్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పరికరాలను స్వాధీనం చేసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఉత్సవాలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించాలని కోరారు.

## ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ ఆందోళన.. పవన్ సాయి అరెస్ట్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్7 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ 122వ డివిజన్ బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి నీరుడు పవన్ సాయి పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ సాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రజా గొంతుకలను అణిచేస్తున్న కాంగ్రెస్

### ఎమ్మెల్యేల అరెస్టులకు బోడుప్పల్‌లో బీఆర్ఎస్ ధర్నా

**420 హామీలపై సభలో చర్చకు భయమేనా..?**

**అసెంబ్లీని కుదిస్తూ ప్రజాస్వామ్యాన్ని కట్టడి చేస్తున్న ప్రభుత్వం**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంద సంజీవరెడ్డి**



**బోడుప్పల్-జనంసాక్షి :** ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కివేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసనగా సోమవారం బోడుప్పల్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నాయకులు ఆమె చాంబర్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. డిప్యూటీ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేస్తూ అధికార యంత్రాంగం రాజకీయ పక్షపాతం లేకుండా పనిచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజల తరఫున పోరాడుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలుపై ప్రశ్నించేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేలను నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. అసెంబ్లీ సమావేశాలను కేవలం రెండు, మూడు రోజులకు పరిమితం చేయకుండా కనీసం 30 రోజుల పాటు నిర్వహించి రాష్ట్ర సమస్యలు, ప్రజా అంశాలపై సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించాల్సిన సభను కుదిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ ప్రజావాణి కార్యక్రమంలో మంద సంజీవరెడ్డి బృందం ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజావాణిలో పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు నమోదవుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, హామీల అమలు వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రామచంద్రారెడ్డి, బందారపు శ్రీధర్‌గౌడ్, తాల్క శత్రజ్ఞ, బొడగల్ల సదానంద్, కృష్ణగౌడ్, యువజన నాయకులు ఉప్పరి విజయ్, మైసగల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

**రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి**

**మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు**



**మొయినాబాద్ (జనంసాక్షి) :** వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ భయం పుట్టుకోస్తుందని గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కుంటుపడిపోతున్నాయని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కోట్ల నరోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డిలు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పకార్డులు పట్టుకోని నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన గొప్పలు చేప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్రెడ్డికి ఇప్పటికే ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి వెళ్లిన, ఏ మండలానికి వెళ్లిన, ఏజిల్లాకు వెళ్లిన మారుమూల గ్రామాలకు వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఛీకొడుతున్నారని సూచించారు. ఎన్నికల ముందు చెప్పింది ఒకటి ఇప్పుడు చేస్తుంది మరోకటని సంపాదించి దోచుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న నాయకుల పని అని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తప్పనిసరిగా గుణపాఠం చెబుతారన్నారు. ఓటమి తప్పదనే భయంతో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరోత్తంరెడ్డి, మోర శ్రీనివాస్, రవియాదవ్, కృష్ణారెడ్డి, స్వచ్ఛసతీష్, శ్యామ్రావు, రాము, సత్తిరెడ్డి, చిన్న, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, గ్రామాల నాయకులు, సి నరసింహారెడ్డి డి ప్రభాకర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమస్యల వినతిపత్రాన్ని అభివృద్ధి అధికారి హిమబిందుకు అందజేశారు.

## 22ఏ భూములు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం

**బీజేపీ నేత గృహ నిర్బంధం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్7(జనంసాక్షి) :** 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి అక్రమంగా చేర్చిన భూములను తొలగించాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన ఆందోళనకు వెళ్లకుండా కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్‌ను పోలీసులు సోమవారం ఉదయం గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమన్నారు. 22ఏ భూముల సమస్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కనీస వేతనాల సలహా మండలి నుంచి సీఐటీయూను తొలగించడం దుర్మార్గం

### కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలి



**నాచారం/జనంసాక్షి :** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు రాష్ట్రంలో లెక్కలేనన్ని ఉన్నాయి. అలాంటి నిరుపేద కుటుంబాలు తమ జీవనాధారం కోసం రోజువారి కూలీగా కార్మికులుగా పనిచేసుకుంటూ తమ కుటుంబాలను సాదుకుంటున్నారు. అలాంటి వారి తలరాతలను పూర్తిగా తలకిందులుగా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం చాలా దుర్మార్గమైన చర్య అని సిఐటియు నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూ సంఘానికి ఉన్న ప్రాతినిధ్యాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్య అని సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ట్రస్టులు తదితర కార్మిక సంక్షేమ సంస్థల్లో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని ఏకపక్షంగా తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని సీఐటీయూ నాయకులు పి. గణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఐటీయూ కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ ఫుడ్స్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై కార్మిక సంఘాల ప్రాతినిధ్యం ఎంతో కీలకమని అన్నారు. కార్మిక సంఘాల గొంతును అణిచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని పునరుద్ధరించాలని, కనీస వేతనాలను సముచితంగా పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సామాజిక భద్రతా హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్, రాహుల్, రూపేష్, అక్బర్, దేవగన్, కుర్దన్, మనీష్, సోనీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటినగర్ డివిజన్‌లో ఎంఎంసీ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



**నాచారం/జనంసాక్షి :** హెచ్ఎంటి నగర్ డివిజన్లోని పలు సమస్యలపై మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని ఉప కమిషనర్ నిత్యానంద,మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి నేరుగా హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని కాలనీవాసులతో ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాఘవేంద్ర నగర్ లోని పలు ప్రాంతాల్లో మరియు అన్నపూర్ణ కాలనీలోని రోడ్లను పరిశీలించారు. హెచ్ఎంటి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి .మహేష్ యాదవ్ స్థానిక సమస్యలను గురించి కమిషనర్ కు తెలియజేశారు. అనంతరం రాఘవేంద్ర నగర్ లోని పలు సిసి రోడ్ల సమస్యలను గురించి గుంతలుగా ఏర్పడిన రోడ్లను గురించి చర్చించారు. అనునిత్యం ప్రయాణించే కొన్ని మార్గాల్లో కొన్ని కూడళ్లల్లో రోడ్ల సమస్య వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని మరియు సాయిబాబా ఆలయం వద్దనున్న మూలమలుపు వద్ద మూడు కూడల రోడ్డు వద్ద మూలమలుపు తిరిగేటప్పుడు జరిగే ప్రమాదాల వల్ల ఎందరికో తీవ్ర గాయాలు అయినట్టు మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి సమస్యలను గురించి తెలియజేసినట్టు హెచ్ఎంటి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి .మహేష్ యాదవ్ తెలిపారు. అనంతరం హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యల గురించి తెలుసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కచ్చితంగా ఒక్కొక్క సమస్యను తీర్చి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, పునరావృతం కాకుండా సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు మహేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ డివిజన్ శానిటేషన్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల పర్వం.. అమలులో శూన్యం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సమరశంఖం

### ప్రజలకు ఒరిగిందేమిలేదన్నా జక్కా వెంకట్ రెడ్డి

### బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజకు వినతిపత్రం



**బోడుప్పల్-జనంసాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.వెయ్యి రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రతి పంటకు రైతు భరోసా, పంట బోనస్ అందించడంతో పాటు కొరత లేకుండా ఎరువులు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యా భరోసా కల్పించడంతో పాటు పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పెన్షన్, ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల సాయం అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్,కొల్తూరి మహేష్,లేతాకుల మాధవి రఘుపతిరెడ్డి,కొడె పోచయ్య,మధుసూదన్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు ప్రభు,శ్యామల శ్రీనివాస్,యూబీవీ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ,బుల్లెట్ శంకర్,జిలాని పాషా,కిరణ్ నాయక్,అమర్ పటేల్,చిరంజీవి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తాతా మధు క్షమాపణ చెప్పాలి

### బోడుప్పల్ డివిజన్ 11 కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్



**బోడుప్పల్, జనంసాక్షి :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం యావత్ శాసనసభ గౌరవాన్ని, రాజ్యాంగ వ్యవస్థను అవమానించడమేనని మండిపడ్డారు.రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ, హద్దులు దాటి రాజ్యాంగబద్ధమైన పదవులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా బీఆర్ఎస్ నాయకులు తమ అహంకార ధోరణిని మార్చుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని విమర్శించారు.స్పీకర్ పదవి ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదని, అది తెలంగాణ శాసనసభ గౌరవానికి, రాజ్యాంగ వ్యవస్థకు ప్రతీక అని గుర్తుంచుకోవాలని తాతా మధుకు సూచించారు. గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు, శాసనసభకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బొమ్మక్ కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలి

### ధారూర్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ దావుద్



**ధారూర్,సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత,కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ధారూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ వార్డు మెంబర్ మహమ్మద్ దావుద్ తెలిపారు. స్పీకర్‌పై వ్యక్తిగతంగా దాడి చేయడం అంటే అది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, రాజ్యాంగబద్ధమైన పదవిని,రాజ్యాంగ విలువలను, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని దావుద్ అన్నారు. ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, తాత మధుపై తక్షణమే చర్యలు తీసుకుని శాసనమండలి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు అనర్హుడిగా ప్రకటించాలని మహమ్మద్ దావుద్ కోరారు.

# సెక్యూరిటీ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు

### ప్రైవేట్ సెక్యూరిటీ సేవలకు సత్కారం



**తాండూరు (జనంసాక్షి) :** తెలంగాణ స్టేట్ ప్రైవేట్ సెక్యూరిటీ, అవుట్ సోర్సింగ్,ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్‌కు చెందిన సెక్యూరిటీ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత పోలీస్ అధికారి హాజరయ్యారు. ప్రైవేట్ సెక్యూరిటీ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వినాయక వ్యక్తులను, సంస్థలను అసోసియేషన్ తరపున సత్కరించారు. వేదికపై అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ అధికారికి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కూడా కీలకమని కొనియాడారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, వివిధ సెక్యూరిటీ ఏజెన్సీల అధినేతలు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేద విద్యార్థి ఉన్నత చదువులకు రామకృష్ణారెడ్డి ఆర్థిక చేయూత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్7(జనంసాక్షి) :** నీట్లో ర్యాంకు సాధించిన పేద విద్యార్థికి మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి భారీ ఆర్థిక సాయం అందించి తన ఉదారత స్వభావాన్ని చాటుకుని హార్థిక చేయూతగా నిలిచారు. నీట్లో 2026లో మెడికల్ సీటు సాధించిన మణికొండ పీఎంశ్రీ జిల్లాపరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి యు. భార్గవ్ అశోక్ కుమార్‌కు మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థి పట్టుదలతో చదివి నీట్ లో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. మంచి వైద్యుడిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థి కుటుంబ సభ్యులు రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దులగుట్ట జాతరలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, సెప్టెంబర్7 (జనంసాక్షి) :** శంషాబాద్ సిద్దులగుట్ట శ్రీ వెంకటకొండ సిద్దేశ్వర స్వామివారి 71వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రావణ మాసం సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జాతరలో మహా రుద్రాభిషేకం, మహామంగళహారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, చంద్రారెడ్డి, నీరటి రాజు, కొలన్ మహేందర్ రెడ్డి, రాళ్ల బండి ప్రసాద్, డి. వెంకటేష్ గౌడ్, సంజయ్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొట్కూరి కోటేశ్వర్ గౌడ్, సర్పంచులు, కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బసవ పురాణ ప్రవచనాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి)** పట్టణంలో కొలువుదీరిన భావిగి బద్రేశ్వర స్వామి దేవాలయంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న బసవ పురాణ ప్రవచన కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సిద్ది లింగేశ్వర స్వామికి మంగళ హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బసవ పురాణ ప్రవచనాలను ఆలకించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, వీరశైవ సమాజం అధ్యక్షుడు తంబాకు చంద్రశేఖర్, కార్యదర్శి వాలి శ్రావణ్, శెట్టి భాస్కర్, శంకర్, శశాంక్, ప్రకాశం, పరమేశ్వర్, రాజశేఖర్, రవి, మహేష్, బిర్కిట్ రఘు, సిద్దు స్వామి, వినోద్, చంద్రు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిటేషన్ సూపరింటెండెంట్‌ను కలిసిన కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు



**శామీర్‌పేట, సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిటేషన్ సూపరింటెండెంట్‌ను కల్లుగీతా పారి శ్రామిక సహకార సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిటేషన్ సూపరింటెండెంట్ బి హనుమంతరావు ను శామీర్ పేట కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సోమవారం కలిశారు. సభ్యులు మా సంఘం పాలక వర్గ ఎన్నికల సమయము వచ్చేనెలతో ముగియనున్నదని, మా సంఘం ఎన్నికలను త్వరలో నిర్వహించాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట సహకార సంఘం సభ్యులు పవన్, బత్తిని వెంకటేష్, దూదల వెంకటేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ అహంకారం తగదు

### కాంగ్రెస్ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు అవురం విక్రమ్ రెడ్డి



**మొయినాబాద్ (జనంసాక్షి) :** గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు మరియు అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవురం విక్రమ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అవురం విక్రమ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని, అలాంటిది ఒక దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను పట్టుకొని అంతటి అసభ్య పదజాలంతో దూషించడం బీఆర్ఎస్ పార్టీ యొక్క అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. పదవుల అహంకారంతో ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం కనీస బాధ్యత అని, దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే మొత్తం దళిత సమాజాన్ని అవమానించడమేనని అవురం విక్రమ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. తక్షణమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు మరియు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని అవురం విక్రమ్ రెడ్డి హెచ్చరించారు..



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ : బిఆర్ఎస్ ఫైర్

**శంకర్ పల్లి, సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడం తగదని శంకర్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డిలు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల అక్రమ అరెస్టులకు నిరసనగా శంకర పల్లి ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తగలబెట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల అరెస్టు సమయంలో పోలీసులు దురుసుగా వ్యవహరించాలని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా మంత్రుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని గుర్తు చేశారు.పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం పాలన సాగించడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో చందిప్ప సర్పంచ్ మల్లికార్జున్, కొండకల్ సర్పంచ్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు వాసుదేవ్ కన్న, శ్రీధర్,లింగం ముదిరాజ్, మహేందర్ రెడ్డి,విజయకుమార్, సీతారామరెడ్డి,శ్రీపాల్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల వైఖరిని ఖండిస్తూ నిరసన

**రాజేంద్రనగర్, సెప్టెంబర్7(జనంసాక్షి) :** అసెంబ్లీ ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుకోళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హైదర్‌షాకోట్ చౌరస్తా రోడ్డులో ఆందోళన చేపట్టారు. మహిళా ప్రజాప్రతినిధి పట్ల దురుసుగా వ్యవహరించడం సరికాదని పేర్కొంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చౌరస్తా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల తీరుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో రవీందర్ రెడ్డి, తలారి పండు, రాముడు యాదవ్, నవీన్ ముదిరాజ్, సంతోష్ గౌడ్, ఇస్మాయిల్, చంద్రశేఖర్, శామ్యూల్, ఇంతియాజ్ పాల్గొన్నారు.



## తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### యాలాల మండల పార్టీ అధ్యక్షుడు కే మహిపాల్



**యాలాల సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** తాండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపై విపక్షాలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మరియు అవినీతి ఆరోపణలను యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. మహిపాల్ తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేపై ఎలాంటి అభాండాలు మోపితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై బీఆర్ఎస్ లేదా ఇతర ప్రతిపక్ష నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మహిపాల్ స్పష్టం చేశారు. యాలాల మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహిపాల్‌తో పాటు పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ భీమప్పలు కూడా విలేకరుల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచారు. ఇటీవల తాండూరు ఎమ్మెల్యేపై విపక్ష నాయకులు కొన్ని అవినీతి ఆరోపణలు చేయగా, వాటిని కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా తిప్పికొడుతూ దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## అంబు రామేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**పెద్దేముల్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** పెద్దేముల్ మండలం తట్టేపల్లి అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ అంబు రామేశ్వర స్వామి ఆలయాన్ని శ్రావణ మాసం చివరిసోమవారం సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యు.రమేష్ కుమార్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీ స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, హరీష్ గౌడ్, రాము, రమేష్, యాదయ్య గౌడ్, మహిపాల్, రవి, అనంతి, అంజి, ప్రదీప్, మండల నాయకులు పాల్గొన్నారు.

# 24 గంటల కరెంట్ మాటేంటి? రోజుకు పదిసార్లు కరెంట్ కట్

**లోవోల్టేజ్,విద్యుత్ కోతలతో పంటలకు నీరందక అవస్థలు**

**ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం కల్పించాలి**

**సీఎం ప్రజావాణి ప్రోగ్రాం మేనేజర్ శృతి**



**ధారూర్,సెప్టెంబర్ 07(జనంసాక్షి) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని సీఎం ప్రజావాణి ప్రోగ్రాం మేనేజర్ శృతి అధికారులకు సూచించారు. సోమవారం ధారూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల హాజరు, ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రజావాణికి వచ్చే ప్రజలకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంపై మండలంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చైతన్యం చేయాలని తెలిపారు. ప్రజావాణికి ప్రజలు రాకపోతే అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలపై తహసీల్దార్ సజిదా బేగం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ కేసులు ఎన్ని ఉన్నాయి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటనే విషయాలపై ఆరా తీశారు. ప్రజల నుంచి స్వీకరిస్తున్న ఫిర్యాదులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని ఎంపీడీవో నర్సింహులు తెలిపారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. కాగా ప్రజావాణిలో విద్యుత్ సమస్యపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గట్టెపల్లి, రుద్రరాం గ్రామాల సర్పంచ్‌లు ఉలెందర్,లక్ష్మి వెంకట్, ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు రైతులు మండల విద్యుత్ శాఖ ఏఈపై ఫిర్యాదు చేశారు.

# ప్రతిపక్షాల గొంతును అణిచివేస్తున్నారు

**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మహేశ్వరం,ఆగస్టు 7(జనంసాక్షి) :** ప్రతిపక్ష శాసనసభ్యుల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య యాదవ్ అన్నారు. సోమవారం అసెంబ్లీ వద్ద ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరును ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కుగూడలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ...అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. పోలీసుల బలంతో నిరసనలను అడ్డుకోవడం సరికాదన్నారు. మహిళా ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించారన్నారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జుట్టు పట్టుకొని ఈడ్చికెళ్ళినట్లు వచ్చిన ఘటనలు అత్యంత బాధాకరమన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు సామెల్ రాజ్,మాజీ కౌన్సిలర్ రవి నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్, శ్రీలత, శ్రీనివాస్,యాదగిరి, హరికృష్ణ రెడ్డి, బంటు రమేష్,శ్రీనివాస్,రాజు,శివ, సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతిపైన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి**



**మోమిన్‌పేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, దళిత ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎంఎల్సి తాత మధు చేసిన అత్యంత హేయమైన, చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి హెచ్చరించారు, రాష్ట్ర శాసనసభాపతి నీ కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ఒక వ్యక్తిపై చేసిన దాడి కాదు ఇది రాజ్యాంగంపై దాడి, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి, రాజ్యాంగబద్ధమైన, అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ పై కించపరిచేలా మాట్లాడటం. సభా ప్రాంగణంలోనే ఇంత నీచానికి దిగజారడం చరిత్రలో చీకటి రోజు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభలోనూ ఇలాంటి దుర్మార్గం జరగలేదు. అధికారం పోయిందనే అక్కసుతో, ఓర్వలేక ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. ఇది వారి సంస్కారానికి నిదర్శనం. ఎమ్మెల్సీతాత మధు ,వెంటనే బేషరతుగా ప్రజలకు, స్పీకర్ కి క్షమాపణ చెప్పాలి. అతన్ని తక్షణమే శాసనమండలి నుండి బర్తరఫ్ అనర్హుడిగా ప్రకటించాలి. ఈ ఘటనపై సభకు క్షమాపణ చెప్పాలని ఆయన హెచ్చరించారు

# విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**సీఆర్‌పిఎఫ్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ**

**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** స్థానిక సిఆర్ పిఎఫ్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీటీసీ సిఆర్‌పిఎఫ్ ముద్కేడ్, మహారాష్ట్రకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ దయానందం మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా రంగంలో అందుబాటులోకి వస్తున్న అవకాశాలను ఉపాధ్యాయులు అందిపుచ్చుకుని, విద్యార్థుల భవిష్యత్‌కు సరైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి, బోధనా సామర్థ్యాల పెంపునకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు వివిధ కారణాలతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వారి మనోస్థితిపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంతో పాటు నవ సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేయగలమన్నారు. విద్యార్థులలో విద్యతో పాటు మానసిక స్థైర్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సి ఆర్ పి ఎఫ్ పబ్లిక్ స్కూల్ విద్యా రంగంలో అన్ని విధాలుగా ముందుకు సాగడం అభినందనీయమని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామమని దయానందం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్ హరీశంకర్, హెచ్‌ఎం ఆశా జి.కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పేదల సొంతింటి కల సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యం

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 07, జనంసాక్షి :** మొయినాబాద్ మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పతకం లో బాగంగా ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డికి చేవెళ్ళ నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు మాన్యయ్య, ఉప సర్పంచ్ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ లు బాలమణి రాములు, వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ రత్నయ్య, పాండు, రమేష్,ఆరిఫా షబీర్ ,రేణుక రమేష్, కాంగ్రెస్ నాయకులు కృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి,గణేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, శెంకర్ గౌడ్,బిక్షపతి గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,విట్టల్,దయాకర్ గౌడ్, రాజు, గోపాల్,వెంకటేష్, శివశంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలి



**బంట్వారం సెప్టెంబర్ 07 (జన సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు , దళిత ముద్దుబిడ్డ బిగడ్డం ప్రసాద్ కుమార్ పైబి ఎమ్మెల్సీ తాత మధు చేసిన అత్యంత హేయమైన, నీచమైన, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ఒక వ్యక్తిపై చేసిన దాడి కాదు రాజ్యాంగంపై దాడి, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి, రాజ్యాంగబద్ధమైన, అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ గారిపై కించపరిచేలా మాట్లాడటం,సభా ప్రాంగణంలోనే ఇంత నీచానికి దిగజారడం చరిత్రలో చీకటి రోజు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభలోనూ ఇలాంటి దుర్మార్గం జరగలేదు. అధికారం పోయిందనే అక్కసుతో, ఓర్వలేక ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. ఇది వారి సంస్కారానికి నిదర్శనం. ఎమ్మెల్సీ తాత మధు వెంటనే బేషరతుగా ప్రజలకు, స్పీకర్ గారికి క్షమాపణ చెప్పాలి. అతన్ని తక్షణమే శాసనమండలి నుండి బర్తరఫ్ చేసి అనర్హుడిగా ప్రకటించాలి. ఈ ఘటనపై తాత మధు సభకు క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్సీ తాత మధును తెలంగాణలో తిరగబోవనియమని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల విభాగం కోశాధికారిగా శిరందాసు యాదగిరేందర్



**ముషీరాబాద్, సెప్టెంబర్ 07 (జనం సాక్షి):** అఖిల భారత పద్మశాలి సంఘం ఉద్యోగుల విభాగం కోశాధికారిగా శిరందాసు యాదగిరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి తన స్వహస్తాలతో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ ఉద్యోగులు, వృత్తి నిపుణులను సంఘటితం చేసి వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి శిరందాసు యాదగిరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం కోశాధికారి కొక్కుల దేవేందర్, కార్యాలయ కార్యదర్శి సిరిపురం తిలక్, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు తిరందాసు యాదగిరి, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి విఠోభా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం

- అసెంబ్లీ తొలిరోజే బీఆర్ఎస్ నేతల అరెస్టు అరాచకం
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే అరెస్టులు
- ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల అరెస్టుపై నిరసన
- బీఆర్ఎస్ నేతల అరెస్టులకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



ఖైరతాబాద్, సెప్టెంబర్ 07 (జనం సాక్షి) : అసెంబ్లీ సమావేశాల తొలిరోజే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిర సిస్తూ ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలం గాణ భవన్ ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు ప్రజా సమస్యలను లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే వారిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే అరెస్టులకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

# తాతా మధును వెంటనే అరెస్టు చేయాలి : మధుయాష్కి గౌడ్



**హయత్ నగర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌పై అసభ్యకర, అనుచిత పదజాలంతో మాట్లాడిన తాతా మధుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. సౌమ్యుడిగా, అందరితో గౌరవ మర్యాదలతో వ్యవహరించే స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు. స్పీకర్ తల్లిని సైతం ఉద్దేశించి దూషణలకు పాల్పడటం దుర్మార్గమని, ఇది తాతా మధు అహంకార వైఖరికి నిదర్శనమని విమర్శించారు. దళితుడైన స్పీకర్‌పై ఇంతటి వివక్షతో, అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని మధుయాష్కి ప్రశ్నించారు. దళితుల పట్ల కేసీఆర్, ఆయన పరివారం మొదటి నుంచీ వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, ఒక దళితుడిని ఉప ముఖ్యమంత్రిగా నియమించి అనంతరం తొలగించారని విమర్శించారు.

దళితులు ఉన్నత పదవుల్లో ఉండటాన్ని కేసీఆర్, ఆయన పరివారం సహించలేకపోతున్నారని మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. తాతా మధుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు, ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌ను దూషించిన ఘటనపై కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ కనీసం క్షమాపణ కూడా చెప్పకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఇది ఆ పార్టీ అహంకార వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన మోసాలను గుర్తించిన దళితులు ఇప్పటికే బీఆర్ఎస్‌కు దూరమయ్యారని, భవిష్యత్తులోనూ ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.

### యాభై ఏళ్ల అనుబంధానికి అపురూప సన్మానం

# భద్రేశ్వర ఆలయంలో సువర్ణ దంపతుల వేడుక

### 9న భావిగి భద్రేశ్వర ఆలయంలో వేడుక



**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని తాండూరు శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అపురూప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 50 సంవత్సరాల వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకున్న దంపతులకు సువర్ణ వివాహ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా వీరశైవ సమాజం సభ్యులు మాట్లాడుతూ యాభై ఏళ్ల అనుబంధానికి అపురూప సన్మానం చేయాలన్నదే మా లక్ష్యం. యాభై ఏళ్ల ప్రయాణం కేవలం సంవత్సరాల లెక్క కాదు, ఒకరి కోసం ఒకరు నడిచిన అడుగులు. ప్రేమకు వయసు లేదు, బంధానికి వెలకట్టలేం. అర్ధ శతాబ్దపు దాంపత్యానికి ఆత్మీయ వందనం పలకడానికే ఈ వేడుకను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 07:05 గంటలకు భద్రేశ్వర ఆలయంలో జరిగే ఈ సువర్ణ వేడుకలో 2026 నాటికి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న దంపతులు నూతన వస్త్రధారణతో పాల్గొనాలి. కలిసి నడిచిన యాభై ఏళ్ల ప్రయాణానికి సాక్ష్యంగా నిలిచే ఈ వేడుకలో పాల్గొనేవారు సెప్టెంబర్ 06 లోపు ఆధార్ జిరాక్స్, జంట ఫోటోతో సమాజ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీరశైవ సమాజం, యువదళ్, అక్కమహాదేవి మహిళా కమిటీ, దేవస్థాన రెనోవేషన్ కమిటీ మరియు భజన మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం,యువదళ్ సభ్యులు ఉన్నారు.

# కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది

- నవాబుపేట్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్



**నవాబుపేట్ సెప్టెంబర్ 7 ( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని నవాబుపేట్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్ అన్నారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు, సొంత ఇంటి కల కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్,మహిళలకు ఉచిత బస్ వంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని అన్నారు. పేద ప్రజల ముఖాల్లో ప్రస్తుతం ఆనందం కనిపిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన కుటుంబాలకు భరోసా కలుగుతోందని కొండల్ యాదవ్ పేర్కొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని, ప్రజలు గత పాలనకు, ప్రస్తుత పాలనకు తేడాను గమనిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదల జీవితాల్లో మరింత వెలుగులు నింపుతుందని కొండల్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిమజ్జనాలకు సర్వం సిద్ధం చేయాలి

నిమజ్జనాలను నిర్వహించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నగరవ్యాప్తంగా కృత్రిమ బేబీపాండ్లు,పోర్టబుల్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో రా చెరువు వద్ద నిర్మిస్తున్న బేబీపాండ్ పనుల పురోగతిని అజయ్ యాదవ్ పరిశీలించి,పారిశుద్ధ్యం,విద్యుత్ వెలుగులు,భద్రతా చర్యలు,తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గణేష్ నిమజ్జనాల కోసం బేబీపాండ్లు,భద్రత,పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఇటీవల సమీక్షల్లో వెల్లడైంది. పనులను త్వరితగతిన పూర్తి చేసి బతుకమ్మ,గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొమ్మక కళ్యాణ్, కాంగ్రెస్ నాయకుడు పులకండ్ల జంగారెడ్డి, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై చర్చకు భయపడే కాంగ్రెస్..
# బీఆర్ఎస్ గొంతు నొక్కుతోంది

**అమీర్‌పేట్:** ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయించిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

అసెంబ్లీకి వస్తున్న గౌరవ సభ్యులను పోలీసులు అడ్డుకోవడమే కాకుండా కొందరి పట్ల దౌర్జన్యంగా, అమర్యాదగా వ్యవహరించడం దారుణమన్నారు. ముఖ్యంగా మహిళా సభ్యుల చీరలు లాగడం, జుట్టు పట్టుకుని గుంజడం వంటి ఘటనలపై అక్కడే ఉన్న పోలీసు అధికారులను తలసాని నిలదీశారు. ప్రజలచే ఎన్నికైన గౌరవ సభ్యుల పట్ల వ్యవహరించే విధానం ఇదేనా? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగు లు అనేక సమస్యలతో సతమతమవుతున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు నల్ల టీషర్టులు ధరించడాన్ని పోలీసులు అభ్యంతరం చెప్పడంపైనా తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు నల్ల టీషర్ట్ వేసుకుని వెళ్తే ఒప్పు.. బీఆర్ఎస్ సభ్యులు అదే నల్ల టీషర్ట్ వేసుకుంటే తప్పా?" అని ప్రశ్నించారు. ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇలాంటి చర్యలు సిగ్గుచేటని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి, ఎన్నికల హామీలు నెరవేర్చాలి

### బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్



**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని మరియు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి ఆందోళన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అసెంబ్లీ వైపు దూసుకెళ్తున్న బిజెపి శ్రేణులను పోలీసులు తీవ్రంగా అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించిన యు. రమేశ్ కుమార్‌తో పాటు పలువురు జిల్లా ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడం తో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోంది. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. డిమాండ్లను పరిష్కరించకుండా ప్రశ్నించే వారిపై అక్రమ అరెస్టులతో అణచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గం. విద్యార్థుల, ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు బిజెపి పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్చార్జు, వివిధ మోర్చాల నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కూమార్ పై అమర్యాదకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

**శామీర్ పేట్, సెప్టెంబర్ 7(జనం సాక్షి ) :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య, అమర్యాదకర పదజాలంతో మాట్లాడటాన్ని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు,శాసనసభ గౌరవానికి అవమానకరమని ఆయన అన్నారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చని, విధానాలను విమర్శించవచ్చని,అయితే రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ప్రత్యేకించి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను అవమానించేలా మాట్లాడటం ఆందోళనకరమని భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర ధోరణులు కొనసాగడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం,గౌరవం కల్పించిందని, ప్రజాప్రతి నిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని సూచించారు. ఎమ్మెల్సీ తాతా మధుపై శాసనసభ నియమావళి ప్రకారం తగిన చర్యలు తీసుకోవా లని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి కోరారు.

# పేదలకు సీఎం సహాయనిధి అండ

- **లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పామేనా భీమ్‌భరత్**
- **వైద్య ఖర్చులకు ఆర్థిక చేయూత అందిస్తున్న ప్రభుత్వం**



**నవాబుపేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేనా భీమ్‌భరత్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా పామేనా భీమ్‌భరత్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే వందలాది మంది పేదలకు వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, నవాబుపేట సర్పంచ్ నరసింహారెడ్డి, బీ–బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ప్రసాద్, పులుమామిడి సర్పంచ్ నరసింహులు, నరేగూడ సర్పంచ్ దీపికా దశరథ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, యావాపూర్ సర్పంచ్ శివనిలా లక్ష్మణ్, అర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్, మేనేపల్లి కలాన్ సర్పంచ్ వెంకటమ్మ, కడిచర్ల సర్పంచ్ శ్రీనివాస్, గంజాడ సర్పంచ్ మల్లేశం, ఉపేందర్‌రెడ్డి, మధు, మాల అశోక్, సంగమేష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శామీర్ పేట్ మండల నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా మేడ శ్రీకాంత్

**శామీర్ పేట్, సెప్టెంబర్ 7(జనంసాక్షి ) :** ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరుగుతున్న సంస్థాగత నిర్మాణాల్లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని శామీర్ పేట్ మండల నూతన కమిటీ ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ అధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ కళామండలి మాజీ అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసి రానున్న రోజుల్లో ప్రజా సమస్యల మీద సాంఘిక, ఆర్థిక, సామాజిక అసమానతలు లేకుండా పూలే, అంబేద్కర్, జగ్జీవన్, కాన్షిరాంల ఆశయాలు సాధనకై సమసమాజ స్థాపనకై నూతన నాయకులుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సమిష్టగా అందరూ కృషి చేయ్యా లని అన్నారు. ఈ సమావేశంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేడ శ్రీకాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా బైకాడి వినోద్ మాదిగ, ప్రధానకార్యదర్శిగా మంచాల వేణు, ఆనంద్, ఉపాధ్యక్షులుగా బండారి దర్శన్, పారు నంది సాయి, కార్యదర్శులుగా మేడి సురేష్, ఏలకుర్తి శ్యామ్, కార్యవర్గ సభ్యులని ఎన్ను కున్నారు. ఎంఎస్పీ మండల అధ్యక్షులుగా మర్యాల కుమార్, అధికార ప్రతినిధిగా మంచాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పెద్ద స్వామి, ఉపాధ్యక్షలుగా చిన్న స్వామి, బక్కోళ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా బొర్రాచంద్రయ్య నియమించారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు, యువత పాల్గొన్నారు.

# కోట్‌పల్లిలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

**ప్రజలకు మరింత అందుబాటులోకి ఆధార్ సేవలు**



**కోట్ పల్లి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** కోట్ పల్లి మండల కేంద్రంలో ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభతరం చేసేలా నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కోట్ పల్లి పోస్టాఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని తహసిల్దార్ ఆనందరావు, డిప్యూటీ తహసీల్దార్ యూనుస్, ఎంపీడీఓ హేమంత్, ఉప సర్పంచ్ స్వప్న బాల్రాజ్ తదితరులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రజలకు ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం వల్ల మండల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఆధార్ నమోదు, వివరాల సవరణ తదితర సేవల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజుద్దీన్, వార్డు సభ్యులు ఇష్రత్ బేగం, చిటంపల్లి సుదర్శన్, సంకు వెంకయ్య, కావలి అనంతి, బాసారం పండు, శ్రీశైలం స్వామి, రాజశేఖర్ స్వామి, లక్ష్మీనారాయణ చారి, ఉపరి నారాయణ, రామ్‌రెడ్డి, నర్సింలుగౌడ్, మాజీ వార్డు సభ్యుడు వెంకటి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమద్, ఇస్మాయిల్ ఖురేషి, అయూబ్ ఖురేషి, అమీర్ ఖురేషి, రియాజ్ ఖురేషి, పెద్దల్లి సత్తి, బందయ్య, సాంబ, తలారి శీను, మొసీన్, సలీం, సబ్ పోస్టుమాస్టర్ క్రాంతికుమార్, ఆధార్ సూపర్‌వైజర్ నవీన్‌రెడ్డి, పోస్టాఫీస్ సిబ్బంది, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

**నవాబ్ పేట మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి**



**నవాబుపేట్ సెప్టెంబర్ 7 ( జనం సాక్షి ):** చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్యపై ఇష్టానుసారంగా విమర్శలు, నిరాధార ఆరోపణలు చేస్తే ఇకపై సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నవాబ్ పేట్ మండలంలో కొందరు వ్యక్తులు రాజకీయంగా విమర్శలు చేయడానికి హద్దులు ఉంటాయని, ఆ హద్దులు దాటి వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ఎమ్మెల్యే ముందుంటున్నారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిమేనని, ఆరోజు మేము కార్యకర్తలుగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేశామని పేర్కొన్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసిన తమకు రాజకీయ పరిణామాలు కొత్తేమీ కాదని అన్నారు. వ్యక్తిగత విమర్శలకు దిగితే తాము కూడా తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు. పార్టీ ఐక్యత కోసం అందరూ కలిసి పనిచేయాలని, లేకుంటే అంతర్గత విభేదాలు పార్టీకి నష్టమేనని అన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రామ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, సర్పంచులు శేఖర్, జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాగిరెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, రఫి, దేవయ్య, మాణిక్యం, యాదవ్ రెడ్డి, ప్రకాష్, బాలరాజ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శంగా తీసుకోవాలి:గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి



**కాప్రా , సెప్టెంబర్ 7, (జనం సాక్షి) :** ఉపాధ్యాయ స్థాయి నుండి భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను అమలు జరిపే క్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని డిస్టిక్ 320 సి ఆధ్వర్యంలో డిస్టిక్ ఉపాధ్యాయుల సన్మాన నిర్వాహకులు, టీచర్స్ హానరింగ్ సెక్రెటరీ సభాధ్యక్షులు లయన్ చంద్రమోహన్ అధ్యక్షతన ఉమ్మడి రంగారెడ్డి తో పాటు వివిధ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను 80 మందిని ఈ సందర్భంగా గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత బావి పౌరులను తయారు చేసే అత్యంత కీలకమైన ఉపాధ్యాయ వృత్తిని ఉపాధ్యాయులను సైతం గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ లాంటి ఉన్నత ఉద్యోగులతో పాటు ఉన్నత భావాలు కలిగిన రాజకీయ నాయకులను సైతం తయారు చేసే గొప్ప పాత్ర ఉపాధ్యాయులదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు ఎన్నారెడ్డి వెంకటనారాయణ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫస్ట్ వాయిస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్, సెకండ్ వాయిస్ డిస్టిక్ గవర్నర్ గుంటుక శేఖర్ రెడ్డి, లయన్ నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం మోహన్ రెడ్డి, కోశాధికారి లయన్ మూలవర్తి శ్రీనివాస్ విశ్వకర్మ, గుడి గంటల రాములు, లైన్ పెంటయ్య గౌడ్, కోమల్ రెడ్డి, పావని రెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ కమిటీకి రూ. 51 వేల విరాళం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్.




**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించు కుని హిందూ ఉత్సవ కమిటీకి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ రూ. 51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ప్రతి ఏటా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని, ఉత్సవాల నిర్వహణలో భాగంగా తన వంతు సహకారంగా రూ. 51 వేల విరాళాన్ని అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని, ఉత్సవ కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బిర్కట్ రఘు, కోశాధికారి అంతారం కిరణ్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద దివ్యాంగుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** మండల పరిధిలోని మహంతిపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగులు బందేయ్య మృతి చెందారు. సోమవారం భౌతికకాయాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ నిరుపేద అయిన బందేయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, అనాథలుగా మారిన ఇద్దరు కుమారులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హరిజన్ బాలరాజు, మహేష్, రాములు, వెంకటేష్, చంద్రయ్య, చుక్కయ్య, అలవేలు, నారాయణమ్మ, స్వరూప, రవి నాయక్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- హమార్ ప్రసాద్ వ్యాఖ్యలపై యువజన సంఘాల ఆగ్రహం
- కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి ఫిర్యాదు



**నవాబుపేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమార్ ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నవాబుపేట మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంపీడీవో కార్యాలయం మీదుగా పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది.

అనంతరం డీఎస్పీ అంజయ్యను కలిసి ఘటన వివరాలు తెలియజేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

యువజన సంఘం అధ్యక్షుడు దివిటి ఆనందం మాట్లాడుతూ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కాపాడేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షుడు శివరాజ్, కోశాధికారి నింగి జాన్, ఈశ్వర్, నర్సింహులు, శ్యామ్, చంద్రశేఖర్, రత్నం, నవాబుపేట సర్పంచ్ నరసింహారెడ్డి, దీపిక దశరథ్, శివనీల లక్ష్మణ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి

**బొంరాస్‌పేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** కొడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, విబిజిరాంజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సింలుగౌడ్ అన్నారు. సోమవారం బొంరాస్‌పేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ కొడంగల్ అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. నారాయణపేట--మక్తల్--కొడంగల్ ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు.రోడ్డు విస్తరణలో ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్న వారు రహదారి వెడల్పు తగ్గించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో



పనులు తాత్కాలికంగా నిలిచాయని, సమస్య పరిష్కరించి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, సర్పంచ్ వీరేశలింగం, నర్సింలు, హాజీబాబా తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ అధ్యక్షుడిగా నాలుగోసారి పరమేష్, ప్రధాన కార్యదర్శిగా బి. చంద్రశేఖర్





**రంగారెడ్డి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న డాక్టర్ వరకాల పరమేష్‌పై ఉపాధ్యాయులు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మండల పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు. గత రెండేళ్లలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటాలు, సాధించిన విజయాలపై నివేదికను ప్రవేశపెట్టారు.అనంతరం జరిగిన ఎన్నికల్లో పరమేష్ ప్యానెల్‌కు చెందిన 11 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మండల అధ్యక్షుడిగా డాక్టర్ వరకాల పరమేష్ వరుసగా నాలుగోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో 114 ఓట్లకు గాను 81 ఓట్లు సాధించిన బి. చంద్రశేఖర్ విజయం సాధించారు.

ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగోసారి అప్పగించిన బాధ్యతను మరింత అంకితభావంతో నిర్వర్తిస్తానన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ఉద్యోగ సంక్షేమం కోసం పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని, ఉపాధ్యాయుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

# పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు




**మర్పల్లి సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. అయితే చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.9 లక్షల బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులను కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం పలువురు సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టారని ప్రభుత్వం మారిన అనంతరం చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో మాజీ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు. బిల్లులు అందక కొందరు మాజీ సర్పంచులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనులకు రాజకీయాలకు సంబంధం లేకుండా, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను పరిశీలించి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వని విజ్ఞప్తి చేశారు.



# హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీడీవోకు బీఆర్ఎస్ వినతిపత్రం

**రంగారెడ్డి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి): :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు విమర్శించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఎంపీడీవో ప్రమీల నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుగ్గరాములు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సమ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరకూరి మంగ రవీందర్, నాయకులు కానుగుల మహేష్, భర్తకి రాజు, ఎండీ ముజాకిర్, కలకొండ భాషా, అజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చైతన్యానికి కళ్యాణ మహోత్సవాలు వేదిక



**షాబాద్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి);** శ్రావణ శుక్రవారం ఆఖరి సోమవారం పురస్కరించుకొని మండల పరిధిలోని కొమరబండలో శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం గంధం అంజయ్య కుటుంబ సమేతంగా పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివనామస్మరణతో భక్తులు పరవశించి పోయారు, అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్నరకం వడ్లు వేసిన రైతులు బోనస్ కోసం ఈనెల 10లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి:ఏఈవో హేమ

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ, బాపల్లితండ, నాందార్ పూర్,తుంకిమెట్ల,బొట్లవానితండాలో సోమవారం తుంకిమెట్ల క్లస్టర్ ఇంచార్జ్ ఏఈవొ హేమ పర్యటించారు. సన్న రకం వడ్లు సాగు చేసిన రైతులు ఈనెల 10లోపు రూ.500 బోనస్ పొందేందుకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వము నిర్దేశించిన ఏడు రకాల విత్తనాలను సాగు చేసిన రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. సొంత వడ్లు కలిగి ఉండి సాగు చేస్తున్న రైతులు ఏఈఓ దగ్గర సాగు ధ్రువీకరణ పత్రం అందజేసి నమోదు చేసుకోవాలని కోరారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువు పొడిగించిన కేంద్ర ప్రభుత్వం.

**నిజాంపేట్ సెప్టెంబర్ 7 జనం సాక్షి :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా రూపొందించేందుకు వీలుగా అక్టోబర్ 7వ తేదీ వరకు చివరిగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ పొడిగించిన గడువులోగా 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతీయువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తులు సమర్పించవచ్చు. అదేవిధంగా ఓటర్ కార్డుల్లోని వివరాల మార్పులు, చేర్పులు, చిరునామా బదిలీ, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపునకు సంబంధిత ఫారాలను ఆన్‌లైన్ ద్వారా లేదా స్థానిక బీఎల్‌వోల (బి ఎల్ ఓ) వద్ద సమర్పించవచ్చని అధికారులు సూచించారు. గడువు ముగిసిన అనంతరం అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు యంత్రాంగం పేర్కొంది. అన్ని ప్రక్రియలు పూర్తి చేసి నవంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. అర్హులైన పౌరులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# 11వ వార్డులో ఆర్ఎంసీ చెత్త పాయింట్‌ను తొలగించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌కు వార్డు ప్రజల వినతి**



**చేవెళ్ల, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన ఆర్ఎంసీ చెత్త పాయింట్‌ను వెంటనే తొలగించి, ప్రజలకు ఇబ్బంది కలగని మరో అనువైన ప్రదేశానికి తరలించాలని వార్డు ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కమిషనర్ యాదగిరిలకు వార్డు ప్రజలు వినతిపత్రం సమర్పించారు. 11వ వార్డులో చెత్తను సేకరించి నిల్వ చేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, అపరిశుభ్రత, దోమల బెడద ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త పాయింట్ కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత చెత్త పాయింట్‌ను తొలగించి, జనావాసాలకు దూరంగా మరో అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి 11వ వార్డు ప్రజలకు ఉపశమనం కల్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# హామీలు ఎక్కడ? ప్రజలకు సమాధానం చెప్పాలి

**మర్పల్లి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని మర్పల్లి మాజీ వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో పాల్గొని ఎంపీడీవో, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు.కళ్యాణలక్ష్మి తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.2,500 తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధుకర్, గఫ్ఫార్, నాయబ్‌గౌడ్, సోహెల్, డి. అశోక్, కృష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధు దిష్టిబొమ్మ దహనం

- మర్పల్లిలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- తాతా మధు వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

**మర్పల్లి సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ ఆవరణలో అనుచిత పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తీవ్ర నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి తాతా మధు దిష్టిబొమ్మను ర్యాలీగా బస్టాండ్‌కు తీసుకువచ్చారు. అనంతరం నడిరోడ్డుపై దిష్టిబొమ్మను దహనం చేసి బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మచ్చలేని తమ నాయకుడు, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేవలం ఆయన దళిత నాయకుడు కావడంతోనే అహంకారపూరితంగా ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. స్నేహశీలి, సహృదయుడు, ప్రజల సమస్యలు తెలుసుకుని స్పందించే ప్రజా నాయకుడిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంచి గుర్తింపు ఉందన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ జోలికి వస్తే ఖబడ్దార్.. విడిచిపెట్టేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ అహంకారపూరిత చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తాతా మధు వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 420 హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట

**పెద్దేముల్: సెప్టెంబర్ 07(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దేముల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పంజుగల శ్రీశైల రెడ్డి హాజరయ్యారు. ప్రజావాణి కార్యక్రమంలో మండల ఎంపీడీవో తిరుమల స్వామికి, తాసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వారం రోజులులో ప్రతి రోజు ఒక్క కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు,13 డిక్లరేషన్లు,6 గ్యారంటీ ల పేరుతో నమ్మించి అధికారంలో వచ్చి, 3సంవత్సలు గడిచిపోయిన ఇంకా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు .రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మహిళలకు హామీ ఇచ్చిన ఆర్థిక సహాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమానికి సంబంధించిన హామీలను తక్షణమే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి సి రంగయ్య పెద్దేముల్ మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు డి వై ప్రసాద్,ఆయా గ్రామ సర్పంచులు డి వై నర్సిములు.జ్ఞానేశ్వర్.లక్ష్మణ్ మాజీ సర్పంచ్ లు వీరన్న.శ్రీనివాస్. చంద్రప్ప. జనార్ధన్ రెడ్డి. నర్సిములు సీనియర్ నాయకులు రమేష్, శ్రీనివాస్.విట్టల్.అంజి.రఘు,వెంకట్.సత్తర్,రవికుమార్ రెడ్డి.కిషన్.శ్రీనివాస్ గౌడ్,మలేశం, గోపాల్,శ్రీనివాస్ గౌడ్,నగేష్, రాహుల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీల అమలుకు బీఆర్ఎస్ డిమాండ్

- చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పి.కృష్ణారెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన ఏడు రోజుల నిరసన పిలుపులో భాగంగా ఆరో రోజు చేవెళ్ల నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలోని ప్రజావాణి కేంద్రంలో ఆర్డీవోకు కాంగ్రెస్ హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కదానినీ సంపూర్ణంగా నెరవేర్చలేదని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు పెంపు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి ప్రధాన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమల్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు దూత మల్లేష్, దప్పు సువర్ణ చందు, కురువ మంగమ్మ మల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎన్ను జంగా రెడ్డి, బ్యాగరి సుదర్శన్, ఎన్.కృష్ణారెడ్డి, డి.సత్యనారాయణ, యు.రాంప్రసాద్, బ్యాగరి అనిల్, కడమంచి ఆనంద్, టి.యాదయ్య, ఎండి.జహీద్, సర్పంచ్ మల్లాఎరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రామగౌడ్, ఊరెళ్ల మాజీ సర్పంచ్ నర్సింలు, ఎంకమొల్ల క్రిష్ణా, బి.నర్సింలు, మాజీ సర్పంచ్ శివా రెడ్డి, రఘురెడ్డి, మాధవ్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ చరిత్రలో నేడు చీకటి రోజు : నగేష్ ముదిరాజ్




**ముషీరాబాద్, సెప్టెంబర్ 07 (జనం సాక్షి):** తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో సోమవారం చీకటి రోజుగా నిలిచిపోతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ అన్నారు. అసెంబ్లీ బయట కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల వ్యవహారశైలి దుర్యోధన-దుశ్శాసన దుర్మార్గాలను తలపించేలా ఉందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును, పోలీసులు భౌతిక దాడులకు పాల్పడ్డారని వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీషర్టులు ధరించి శాంతియుతంగా అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని నగేష్ ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలను కిందపడేసి, తొక్కి, గాయపరిచారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులపై ఇలాంటి వ్యవహారశైలి ఆమోదయోగ్యం కాదని పేర్కొన్న నగేష్ ముదిరాజ్.. కాంగ్రెస్ ప్రభుత్వ రౌడీయిజం, నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మహిళా ప్రజాప్రతినిధిపై జరిగిన ఘటనతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగినట్లు ఆరోపిస్తున్న భౌతిక దాడులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బీఆర్ఎస్ అహంకారానికి నిదర్శనం

- తాతా మధుసూదన్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కే.మాణిక్యం



**చేవెళ్ల ,సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కే.మాణిక్యం తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి ఎంతో గౌరవం, ప్రాధాన్యత ఉందని, అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిపై అసభ్యకరమైన భాషను ఉపయోగించడం బాధ్యతారాహిత్య మని అన్నారు. స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని కే.మాణిక్యం పేర్కొన్నారు. రాజకీయ విమర్శల పేరుతో బీఆర్ఎస్ నాయకులు హద్దులు దాటి మాట్లాడటం సరికాదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులపైకి బీఆర్ఎస్ నాయకులను ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. తాతా మధుసూదన్ తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ గౌరవం, దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని కే.మాణిక్యం స్పష్టం చేశారు.

## అసెంబ్లీ ఘటనకు నిరసనగా ఆల్వాల్‌లో బీఆర్ఎస్ ఆందోళన



**ఆల్వాల్, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసుల చర్యలను నిరసిస్తూ ఆల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆల్వాల్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఆందోళనలో 'వద్దురా.. వద్దురా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు నల్ల టీషర్టులతో నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘటనను బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది.

ఆల్వాల్‌లో జరిగిన నిరసనలో బీఆర్ఎస్ నాయకులు నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబిత, అనిల్‌కిషోర్, అనిల్‌కిషోర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, పరమేష్, చరణ్, గిరి, సయ్యద్ మోసిన్‌తో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలుకు బీఆర్ఎస్ వినతి



**అల్వాల్, సెప్టెంబర్ 7( జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం అల్వాల్‌లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రైతుభరోసా, రైతు కూలీలకు రూ.12 వేల సాయం, వితంతువులు, దివ్యాంగులకు రూ.4 వేల పింఛన్ అందించాలని కోరారు. విద్యార్థులకు విద్యాభరోసా పథకం అమలు చేయడంతోపాటు పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చి అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబితా అనిల్‌కిషోర్, డోలి రమేష్, అనిల్‌కిషోర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, ఢిల్లీ పరమేష్, శరణ్‌గిరి సురేష్, మొసిన్, నరేందర్‌రెడ్డి, మహేష్, సరిత, రమేష్, వీణ, అమృత తదితరులు పాల్గొన్నారు.

### హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయాలి.

నిజాంపేట్ : తెలంగాణ లో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాల న కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు సోమవారం దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు వినతి పత్రం ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చినటువంటి 420 హామీలు అమలు చేయాలని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలపై ముఖ్యంగా మౌలిక వసతులు స్ట్రీట్ లైట్లు, దోమల ఫాగిశీగ్, డ్రైనేజ్, వాటర్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి తెలిపారు.